క్లుప్తంగా

ఫ్యాషన్ డిజైనింగ్‌లో ఉచిత శిక్షణ

ఏలూరు (ఆర్‌ఆర్‌పేట): యూనియన్ బ్యాంక్ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ ద్వారా గ్రామీణ ప్రాంత నిరుద్యోగులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించే ఉద్దేశంతో వివిధ వృత్తి విద్య కోర్సుల్లో ఉచిత శిక్షణ అందిస్తున్నామని ఆ సంస్థ డైరెక్టర్ కె.శశిధర్ ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామీణ ప్రాంత యువతులకు ఫ్యాషన్ డిజైనింగ్‌లో 30 రోజుల ఉచిత శిక్షణ అందిస్తామన్నారు. 5వ తరగతి ఆపైన విద్యార్హత గల గ్రామీణ ప్రాంత యువతులకు ఈ నెల 27 నుంచి శిక్షణ కార్యక్రమం ప్రాంభించనున్నట్టు తెలిపారు. 19 నుంచి 45 సంవత్సరాల మధ్య వయసు గల యువతులకు శిక్షణ కాలంలో ఉచిత వసతి, భోజన సౌకర్యాలు కల్పిస్తామని పేర్కొన్నారు. ఆసక్తి గల యువతులు 95027 23561, 99485 65256 నెంబర్లో సంప్రదించి తమ పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. పేర్లు నమోదు చేసుకున్న వారు శిక్షణకు వచ్చే సమయంలో ఆధార్, రేషన్ కార్డు జిరాక్స్ కాపీలతో పాటు మూడు కలర్ పాస్‌పోర్టు ఫొటోలు తీసుకు రావాలని సూచించారు.

ఏఆర్ సిబ్బంది పనితీరు ప్రశంసనీయం



ఏఆర్, స్పెషల్ పోలీస్ సిబ్బందికి ఆహార పదార్థాలు వడ్డిస్తున్న ఎస్పీ మేరీ ప్రశాంతి

ఏలూరు (ఆర్‌ఆర్‌పేట): ఇటీవల నిర్వహించిన సార్వత్రిక ఎన్నికల్లో ఆర్మ్‌డ్ రిజర్వ్ (ఏఆర్) పోలీసులు, స్పెషల్ పోలీస్ సిబ్బంది సేవలు ప్రశంసనీయమని జిల్లా ఎస్పీ మేరీ ప్రశాంతి అభినందించారు. శుక్రవారం ఏఆర్, స్పెషల్ పోలీస్‌లతో ఆమె ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇటీవల నిర్వహించిన సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలకు ఇబ్బంది తలెత్తకుండా విధి నిర్వహణ చేసిన ఏఆర్, స్పెషల్ పోలీస్ సిబ్బందిని ప్రత్యేకంగా ప్రశంసించారు. ఇదే స్ఫూర్తితో వచ్చే జూన్ 4వ తేదీన నిర్వహించే కౌంటింగ్ బందోబస్తు విధుల్లో సైతం ప్రజలకు మెరుగైన సేవలు అందించడానికి కృషి చేయాలని సూచించారు. ఆయా విభాగాల సిబ్బందికి ఆమె విందు ఏర్పాటు చేసి, వారికి స్వయంగా ఆహార పదార్థాలు ఆత్మీయంగా వడ్డించారు. కార్యక్రమంలో రిజర్వ్ ఇన్‌స్పెక్టర్ పవన్ కుమార్, ఆర్ ఎస్సైలు నరేంద్ర, భాస్కర రావు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

నడక సాధకులు.. స్ఫూర్తి ప్రదాతలు



విద్యార్థులకు బ్యాగ్స్ అందిస్తున్న ఏఎస్ఆర్ వాకర్స్ అసోసియేషన్ సభ్యులు (ఫైల్)



అశోక్‌నగర్ పార్కులో వ్యాయామం చేస్తున్న వాకర్స్



వాకింగ్ చేస్తున్న మహిళలు

- చైతన్యవంతమైన పాత్ర పోషిస్తున్న వాకర్స్ అసోసియేషన్లు
- సేవా కార్యక్రమాలు.. ఆరోగ్య సదస్సులు
- అంతకంతకు పెరుగుతున్న వాకర్స్ సంఖ్య

ఏలూరు రూరల్: ఆరోగ్యమే మహాభాగ్యం.. నడకే తంత్రం. చైతన్యంగా జీవించడమే లక్ష్యంగా ముందుకెళుతున్నాయి వాకర్స్ అసోసియేషన్లు. నడక అనే పదాన్ని ఆరోగ్య సూత్రంగా మార్చాయి. ప్రతిరోజూ ఉదయం, సాయంత్రం వందల మంది వాకర్స్ ఉత్సాహంగా నడుస్తున్నారు. ఉదయం ఆరు గంటలకే ఇంటి నుంచి ఖాళీ స్థలాలు, పార్కులు, ఆట స్థలాల వద్దకు చేరుతున్నారు. అర గంట నుంచి గంట వరకు నడుస్తున్నారు. ఆపై తేలికపాటి వ్యాయామం చేసి సేదతీరుతున్నారు. తీరిక సమయాల్లో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రతి ఒక్కరిలోనూ స్ఫూర్తిని నింపుతున్నారు.

సేవలతో స్ఫూర్తి

ఏలూరు నగరంలో ఏఎస్ఆర్ స్టేడియం, ఇండోర్ స్టేడియం, సీఆర్‌ఆర్ కళాశాల, సత్రంపాడు, ప్రశాంతి తదితర వాకర్స్ అసోసియేషన్లు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నాయి. అనాథలకు ఆపన్న హస్తం అందిస్తున్నాయి. క్రీడాకారులకు బూట్లు, దుస్తులు ఇచ్చి ప్రోత్సహిస్తున్నాయి. విజేతలను సన్మానించి యువతీ యువకుల్లో ఉత్సాహాన్ని నింపుతున్నాయి. వైద్య శిబిరాలు ఏర్పాటుచేస్తున్నాయి. ప్రకృతి విపత్తుల సమయాల్లో తమ వంతు సాయం అందిస్తున్నాయి. పర్యావరణ పరిరక్షణపై బాలబాలికలకు అవగాహన కల్పిస్తున్నాయి. మొక్కలు నాటుతున్నాయి. స్వచ్ఛ భారత్ పేరుతో పరిసరాల పరిశుభ్రత పాటిస్తున్నాయి. నగరంలో సుమారు 20కి పైగా వాకర్స్ అసోసియేషన్లు ఉన్నాయి. ఒక్కో సంఘంలో 50 నుంచి 100కు పైగా సభ్యులు ఉన్నారు. వీరిలో అధికారులు, వైద్యులు, ఉపాధ్యాయులు, వ్యాపారులు, రాజకీయ నాయకులు ఉన్నారు.

వాకింగ్ తప్పనిసరి



ప్రతిరోజూ వాకింగ్ చేస్తాను. వ్యాయామంలో నడక సాధన ఉత్తమమైంది. పిల్లలు, పెద్దలకు నడక దినచర్యగా మారాలి. ప్రతి ఒక్కరూ ఉదయం, సాయంత్రం వేళల్లో కనీసం గంట పాటు నడవాలి. దీనిపై పిల్లలకూ అవగాహన కల్పించాలి. పిల్లలను స్టేడియం, పార్కులు, వాకింగ్ ట్రాక్‌లు తీసుకెళ్లి నడక సాధన చేయించాలి. అప్పుడే పిల్లలకు నడక, వ్యాయామం, క్రీడల పట్ల అవగాహన ఏర్పడుతుంది. అప్పుడే సాధన ప్రారంభిస్తారు.

– కె.మురళీకృష్ణ, పీఈటీ, ఏలూరు

నడకతోనే ఆరోగ్యం



అల్లూరి సీతారామరాజు స్టేడియం వాకర్స్ అసోసియేషన్ సభ్యులతో కలిసి అనేక సేవా కార్యక్రమాలు చేపడుతోంది. క్రీడాకారులకు దుస్తులు, పౌష్టికాహారం, క్రీడా పరికరాలు అందిస్తున్నాం. పోటీల్లో గెలుపొందిన క్రీడాకారులను మరింత ప్రోత్సహించేందుకు సన్మానిస్తున్నాం. మహిళలకు సైతం ప్రత్యేక అసోసియేషన్ ఏర్పాటుచేసి సభ్యులను ప్రోత్సహిస్తున్నాం. ఆరోగ్యవంతమైన సమాజం కోసం వాకింగ్ తప్పనిసరిగా చేయాలి.

– ఎస్ఎం అక్బర్, ఇంటర్నేషనల్ వాకర్స్ అసోసియేషన్ సభ్యుడు

వాకింగ్‌తో ఉత్తేజం



నేను ప్రతిరోజూ క్రమం తప్పకుండా వాకింగ్ చేస్తా. నడక నాలో కొత్త ఉత్తేజాన్ని, ఉత్సాహాన్ని ఇస్తోంది. ఒత్తిడిని దూరం చేస్తుంది. అనారోగ్య సమస్యలను దరి చేరనీవ్వదు. సమయాన్ని బట్టి ఉదయం లేదంటే, సాయంత్ర వేళల్లో ప్రతి ఒక్కరూ వాకింగ్ చేయాలి. దీనివల్ల అనేక అనారోగ్య సమస్యలను దరి చేరనీయకుండా చేసుకోవచ్చు. యవ్వనంలో ఉన్నప్పుడు క్రీడలు, వృద్ధాప్యం వచ్చినప్పుడు వాకింగ్ ఎంతో మేలు చేస్తాయి.

– బి.సోమశేఖర్, జిల్లా సర్వశిక్షాభియాన్ కోఆర్డినేటర్

వాకింగ్ ట్రాక్స్ అభివృద్ధి చేయాలి



ప్రతి మనిషికీ వ్యాయామం అవసరం. ఏలూరు నగరంలో మరిన్ని వాకింగ్ ట్రాక్స్ అభివృద్ధి చేయాలి. ఖాళీ స్థలాలను పార్కులుగా రూపొందించాలి. ప్రజలు ఉదయం, సాయంత్రం ప్రశాంతమైన వాతావరణలో నడక సాధన చేసేలా మొక్కలు నాటి పచ్చదనాన్ని పెంచాలి. మౌలిక వసతులు ఏర్పాటుచేయాలి. అప్పుడే ప్రజలు వాకింగ్‌పై ఆసక్తి చూపుతారు.

– బదేటి వెంకట్రామయ్య, వెయిట్‌లిఫ్టింగ్ అసోసియేషన్ సభ్యుడు

వీధి వ్యాపారాల తొలగింపు అన్యాయం

ఏలూరు (టూటౌన్): వీధి వ్యాపారులపై ఏలూరు నగరపాలక సంస్థ అధికారులు, సీఆర్ రెడ్డి కాలేజీ యాజమాన్యం దౌర్జన్యాలు, వేధింపులను అరికట్టాలని వీధివ్యాపారుల సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షుడు బి.సోమయ్య కోరారు. ఈ మేరకు శుక్రవారం ఆయన ఆ ప్రాంతాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా సోమయ్య మాట్లాడుతూ సీఆర్‌రెడ్డి కాలేజీ గోడను ఆనుకుని, టీటీడీ కల్యాణ మండపం ఎదురుగా ఫుట్‌పాత్‌కి ఆనుకొని 40 మంది వరకు వీధి వ్యాపారులు వ్యాపారం చేసుకుని జీవిస్తున్నారని చెప్పారు. వీరిపై నగరపాలక సంస్థ అధికారులు, కాలేజీ యాజమాన్యం దౌర్జన్యంగా దాడులు చేసి షాపు లు, తోపుడు బండ్లు తొలగించడం అన్యాయం అన్నారు. సీఆర్ రెడ్డి కాలేజీ ప్రాంతం చట్ట ప్రకారం రెడ్ జోన్ కాదని, గ్రీన్ జోన్, ఎల్లో జోన్ల లో ఉందని తెలిపారు. వీధి వ్యాపారుల చట్టం ప్రకారం రెడ్ జోన్, ఎల్లో జోన్లపై ఉన్న షాపులపై మున్సిపల్ అధికారులు పోలీసు అధికారులు దాడులు చేయడానికి, తొలగించడానికి వీల్లేదని అన్నారు. నగరపాలక సంస్థ అధికారులు రూ.10 వేలు నుంచి రూ.2 వేలు, రూ.3 వేలు ఆశీలు, పన్నులు కట్టించుకుంటూ ఈ విధంగా దౌర్జన్యం చేసి షాప్‌లను తొలగించిన చోటే మరలా షాపు లు పెట్టుకునేందుకు అవకాశం కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. లేని పక్షంలో సంఘం తరుపున ఆందోళన చేపడతామని తెలిపారు.

స్ట్రాంగ్ రూమ్‌ల తనిఖీ

ఏలూరు(మెట్రో): దెందులూరు అసెంబ్లీ నియోజకవర్గ ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూంల వద్ద భద్రతను జాయింట్ కలెక్టర్, దెందులూరు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి బి.లావణ్య వేణి శుక్రవారం తనిఖీ చేశారు. ఏలూరులోని సర్ సీఆర్ ఇంజినీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన ఈవీఎంల స్ట్రాంగ్ రూంను ఆమె సందర్శించారు. ఈవీఎంల తలుపులకు వేసిన తాళాలను, వాటికున్న సీళ్లను, సీసీ కెమెరాలు పరిశీలించారు. అనంతరం సందర్శకుల రిజిష్టర్‌లో లావణ్యవేణి సంతకం చేశారు. ఈవీఎం కంట్రోల్ రూంను పరిశీలించారు.

మజ్జిగ చలివేంద్రం ఏర్పాటు అభినందనీయం

ఏలూరు (ఆర్‌ఆర్‌పేట): వేసవిలో ప్రజల దాహార్తి తీర్చడానికి మజ్జిగ చలివేంద్రం ఏర్పాటుచేయడం అభినందనీయమని జిల్లా జాయింట్ కలెక్టర్ బి.లావణ్యవేణి అన్నారు. శుక్రవారం స్థానిక రామచంద్ర రావుపేటలోని శ్రీ వేంకటేశ్వరస్వామి దేవస్థానం వద్ద తూర్పుప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ ఉద్యోగులు ప్రజలకు ఉచితంగా మజ్జిగ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జేసీ లావణ్యవేణి మాట్లాడుతూ ప్రజలకు ఈ చలివేంద్ర ద్వారా మజ్జిగ పంపిణీ చేస్తోన్న ఉద్యోగులకు అభినందనలు తెలిపారు. బాటసారులు ఎండ తీవ్రత నుంచి కాపాడుకోవడానికి మజ్జిగ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఈపీడీసీఎల్ ఎస్ఈ పి.సాల్మన్ రాజు మాట్లాడుతూ ఏప్రిల్ 14 నుంచి రోజుకి 150 లీటర్ల పైగా మజ్జిగ ప్రజలకు పంపిణీ చేస్తున్నట్టు చెప్పారు. కార్యక్రమంలో ఏలూరు సర్కిల్ విద్యుత్ ఈఈ ఎం ఝాన్సీ, ఆపరేషన్ ఈఈ జేపీబీ నటరాజన్, ఎస్ బలుసుబాబు, ఎం రమేష్, పి.శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



మజ్జిగ పంపిణీ చేస్తున్న జేసీ లావణ్యవేణి

పాఠ్య పుస్తకాల పంపిణీ

పెదపాడు: మండంలోని వివిధ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలకు 20,207 పాఠ్య పుస్తకాలు వచ్చినట్లు పెదపాడు ఎంఈఓ డీవీరమణ తెలిపారు. శుక్రవారం పెదపాడులోని స్టాక్‌పాయింట్‌కు 8,9, 10వ తరగతి విద్యార్థులకు అన్ని పాఠ్య పుస్తకాలు వచ్చాయని, వాటిని స్టాక్ పాయింట్‌లో భద్రపరిచినట్లు చెప్పారు. ఎంఈఓ నర్సింహమూర్తి, ఎంఈఓ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

రెడ్‌క్రాస్ సేవలు విస్తృతం



సమావేశంలో మాట్లాడుతున్న రెడ్‌క్రాస్ చైర్మన్ బీవీ కృష్ణారెడ్డి



శిబిరంలో రక్తదానం చేస్తున్న యువకులు

ఏలూరు టౌన్: ఏలూరు జిల్లా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో చేపట్టే సేవలను మరింత విస్తృత చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేశామని రెడ్‌క్రాస్ చైర్మన్ బీవీ కృష్ణారెడ్డి తెలిపారు. ఏలూరు సర్వజన ఆసుపత్రి ప్రాంగణంలోని రెడ్‌క్రాస్ భవనంలో ఆయన అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. కృష్ణారెడ్డి మాట్లాడుతూ రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ఉచిత వైద్యశిబిరాలు, చలివేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. అగ్నిప్రమాదాల్లో ఇళ్లు పొగొట్టుకున్న బాధితులకు ఆయా ప్రాంతాల తహసీల్దార్ సిఫార్సుతో వంటపాత్రలు, హైజీన్‌కిట్లు, దుప్పట్లు, టార్పాలిన్‌లు పంపిణీ చేశామని తెలిపారు. జిల్లా కలెక్టర్, రెడ్‌క్రాస్ ప్రెసిడెంట్ వె.ప్రసన్న వెంకటేష్ ఆధ్వర్యంలో ఏలూరు జిల్లాలోని ముఖ్యపట్టణాల్లో రైల్వేస్టేషన్లు, బస్టాండ్లు, అవసరమైన వృద్ధాశ్రమాలకు, గ్రామీణ ప్రాంతాల్లోని ప్రాథమిక వైద్య కేంద్రాలకు వీల్ చైర్లను పంపిణీ చేయనున్నామని తెలిపారు. సమావేశంలో రెడ్‌క్రాస్ కార్యదర్శి కేబీ సీతారామ్, డాక్టర్ జి.స్పందన, కోశాధికారి రేపూరి శివప్రసాద్, కమిటీ సభ్యులు టి.రామారావు, బీఆర్‌సీహెచ్ నారాయణ, పాలడుగు వెంకటేశ్వరరావు, బుజ్జి, కేవీ రమణ తదితరులు ఉన్నారు. ఏలూరు ఆర్‌ఆర్‌పేటలోని సౌత్ ఇండియన్ షాపింగ్ మాల్ వద్ద రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేసినట్టు రెడ్‌క్రాస్ చైర్మన్ బీవీ కృష్ణారెడ్డి తెలిపారు. తలసేమియా బాధిత చిన్నా రుల కోసం సౌత్ ఇండియా షాపింగ్‌మాల్ యజ మాన్యం రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారని, వీరిలో 50 మంది సిబ్బంది రక్తదానం చేశారని తెలిపారు. ఈ సందర్భంగా షాపింగ్‌మాల్ మేనేజర్లు హరీష్, నాగిరెడ్డి తదితరులను అభినందించారు.

ఆర్టీసీ సమాచారం

ఏలూరు ఆర్టీసీ డిపో నుంచి దూరప్రాంతాలకు వెళ్లే బస్సుల సమయాలు, రిజర్వేషన్ వివరాలు

ఏసీ బస్సులు..

బస్సు రూటు	సమయం	అందుబాటులో ఉన్న సీట్లు
ఏలూరు -బీహెచ్‌ఈఎల్ వయా విజయవాడ (ఇంద్ర)	21.00	13
ఏలూరు -బీహెచ్‌ఈఎల్ (అమరావతి)	22.00	25
ఏలూరు - బీహెచ్‌ఈఎల్ (అమరావతి)	22.30	36
ఏలూరు - తిరుపతి(ఇంద్ర)	16.00	--
ఏలూరు - తిరుపతి(ఇంద్ర)	19.00	22

సూపర్ లగ్జరీ

బస్సు రూటు	సమయం	సర్వీస్ నంబర్	అందుబాటులో ఉన్న సీట్లు
ఏలూరు -బీహెచ్‌ఈఎల్	21.45	4820	15
ఏలూరు - బీహెచ్‌ఈఎల్	21,.15	4822	21
ఏలూరు -బీహెచ్‌ఈఎల్ వయా కే.కోట	19.30	4796	19
ఏలూరు -బీహెచ్‌ఈఎల్ వయా రామచంద్రపురం	19.45	4798	15
ఏలూరు - బీహెచ్‌ఈఎల్ వయా ఖమ్మం	20.30	4800	24
ఏలూరు -జీడిమెట్ల వయా ఖమ్మం	20.15	4802	16
ఏలూరు -జీడిమెట్ల వయా ఖమ్మం	21.00	4804	25
ఏలూరు -ఈసీఐఎల్	22.30	4814	14
ఏలూరు - బీహెచ్‌ఈఎల్ వయా ఖమ్మం	20.20	98511	--
ఏలూరు - బీహెచ్‌ఈఎల్	21.10	98503	--
ఏలూరు - తిరుపతి	16.00	4830	30

కూరగాయల ధరలు

ఏలూరు నగరంలోని రైతు బజార్లలో కూరగాయల ధరలు

కూరగాయలు	కిలో ధర	కూరగాయలు	కిలో ధర
టమాటాలు	36	అరటి కాయ (1)	07-10
వంకాయలు (గులాబీ)	48	చిక్కుడు కాయలు	--
వంకాయలు (కాంతులు)	54	చామదుంపలు	50
వంకాయలు (తెలుపు)	48	ములక్కాడలు	04, 06
బెండకాయలు	44	కంద	64
పచ్చిమిర్చి	80-84	బీట్‌రూట్	36
కాకర కాయలు	54	కీరా దోస	48
బీరకాయలు	50	ఫ్రెంచ్‌బీన్స్	--
బీరకాయలు (పందిరి)	56	అల్లం	180
క్యాబేజీ	32	కొత్తిమీర (కట్ట)	30
క్యారెట్	36-48	పాలకూర	12
దొండకాయలు	34	చుక్కకూర	12
బంగాళదుంపలు	32	తోటకూర	10
ఉల్లిపాయలు	30	గోంగూర	07
గోరుచిక్కుడు	50	పుదీనా	05
దోసకాయలు	24-34	బఠాణి	--
ఆనబకాయ (1)	15-20	క్యాప్సికమ్	68
పొట్లకాయ(1)	15-20	చిలకదదుంప	44



క్రికెట్ శిక్షణలో పాల్గొన్న చిన్నారులు



బ్యాటింగ్ చేస్తున్న బాలుడు

భావితరం క్రికెటర్లు



ఏలూరు సీఆర్‌రెడ్డి కళాశాల ప్రాంగణంలో జిల్లా క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉచిత వేసవి క్రికెట్ శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నారు. సుమారు 200 మంది చిన్నారులు క్రికెట్‌లో శిక్షణ పొందుతున్నారు. అండర్-12, -14, -16, -19 విభాగాల్లో మెళకువలు నేర్పిస్తున్నారు. బౌలింగ్, ఫీల్డింగ్, బ్యాటింగ్, ఫిట్‌నెస్ ఎక్సర్‌సైజ్, వామ్‌అప్‌లో శిక్షణ ఇస్తూ క్రికెట్‌లో నియమనిబంధనలపై అవగాహన కలిగిస్తున్నారు. క్రికెట్ అధ్యక్షుడు గోకరాజు ఆదిత్యవర్మ, సెక్రటరీ ఎం శ్రీనివాసరాజు ఆధ్వర్యంలో ఈ తరగతులు కొనసాగుతున్నాయి.

– సాక్షి ఫొటో గ్రాఫర్ / ఏలూరు



వామ్‌అప్ చేస్తున్న చిన్నారులు



బ్యాటింగ్ చేస్తూ..



ఫిట్‌నెస్ ఎక్సర్‌సైజ్ చేస్తూ..